మండపేట వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తోట

విశాలాంధ్ర - మండపేట : వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన విడుదలైన నేపథ్యంలో మండపేట పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. వైఎస్సార్సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరు ప్రకటించడం పట్ల వైయస్సార్సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మొదటినుంచి అభ్యర్థి ఆయనే అన్న విషయం అందరికీ తెలిసిందే. శనివారం అధికారిక ప్రకటన విడుదల కావడం లాంఛనమైంది. ఈ నేపథ్యంలో వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కలువపువ్వు సెంటర్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కలువ పువ్వు సెంటర్ నుంచి పెద్ద కాలువ వరకు బైక్ ర్యాలీ చేపట్టి అక్కడ నుంచి వైఎస్సార్సీపీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయలక్ష్మి నగర్ నుంచి కలువపువ్వు సెంటర్, కేపీ రోడ్డు మీదుగా మారేడుబాక వరకు ఆనందోత్సాహాలతో బైక్ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు పోతంశెట్టి వరప్రసాద్, గ్రంధి శ్రీనివాస్, మెండు బాపిరాజు, పిల్లి శ్రీనివాస్, మారిశెట్టి సత్యనారాయణ, మొండి భవాని, నీలం దుర్గమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులందరూ వైసీపీకి మద్దతివ్వాలి

విశాలాంధ్ర - పి గన్నవరం : వచ్చే ఎన్నికలలో దళితులందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కోరారు. ఈ మేరకు ఆయన పి గన్నవరంలో మండల వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండేటి సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన వైకాపా మండల మాదిగ సామాజిక వర్గ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పాల్గొని మాట్లాడుతూ మాదిగల సంక్షేమం, వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించడం సీఎం జగన్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు నక్క వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు చుట్టుగుళ్ల రాంబాబు, చెట్ల రామారావు, కాప చంద్రబాబు, మల్లవరపు వెంకన్న, చెట్ల సత్యనారాయణ, ఆకుమర్తి దుర్గారావు, ఉందుర్తి నాగబాబు, పెదపూడి మణికంఠ ఆకుమర్తి శీను, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహనా సదస్సు



విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయములో నందు పంచాయితీ కార్యదర్శులు, గ్రేడ్-5 కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఎంపిడిఓ ఎన్ వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఎండీ డిప్యూటీ తహశీల్దార్ ఇమ్మని యేలు పాల్గొన్నారు. ఈ సమావేశములో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ వారు ఎన్నికల కోడ్ విడుదల చేసిన వెంటనే ప్రభుత్వ కార్యాల యములో, ప్రభుత్వ స్థలములో రాజకీయ నాయకుల ఫోటోలు కాని ఫ్లెక్సీలు గాని ఉండరాదని, గ్రామాలలో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలని, ఎన్నికల కమీషన్ విడుదల చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్ప కుండా పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అందరు పంచాయితీ కార్యదర్శులు, మరియు గ్రేడ్-5, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులతో పటిష్టమైన నిఘా



విశాలాంధ్ర - కాకినాడ : రానున్న ఎన్నికల నేపథ్యంలో కాకినాడ ముఖ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే చెక్‌పోస్టుల వద్ద పటిష్టవంతమైన నిఘా ఏర్పాటు చేయాలని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కార్పొరేషన్ కమిషనర్ జె. వెంకటరావు ఆదే శించారు. ఇందుకు సంబంధించి పోలీస్, రెవెన్యూ, ఎన్నికల సిబ్బందితో కలిసి నిఘా ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను శనివారం సందర్శించారు. ముఖద్వారాలైన ప్రతాప్‌నగర్ వంతెన, ఉప్పలంక జంక్షన్, కుంభాభిషేకం రేవు ప్రాంతాల్లో స్టేటిక్ సర్వేలెన్స్ బృందాల పర్యవేక్షణ చేయాల్సిన అంశాలపై అధికారులతో కలిసి చర్చిం చారు. ఆయా ప్రాంతాలకు వెళ్ళిన ఆర్వో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బయట ప్రాంతాల నుంచి సిటీ నియోజకవర్గం లోకి డబ్బు, మద్యం ఎలా నియంత్రించాలనే అంశంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డీఎస్పీ హనుమంతరావు, నగరపాలక సంస్థ ఎస్ఈ సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ పి వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఈఈ మాధవీ, తహసీల్దార్ దొర, ఏఈ వై నాగేశ్వరరావు ఉన్నారు.

మోగిన ఎన్నికల శంఖరావం

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజకవర్గంలో మే 13న జరగనున్న అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి భారతదేశ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ శనివారం విడుదల చేసింది. ఈ సందర్భంగా నియోజక వర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి(ఏఆర్వో),తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ విశాలాంధ్రతో చారవణిలో శనివారం మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగడానికి అన్ని చర్యలు తీసుకొన్నామన్నారు. మే13న జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు,అసెంబ్లీ అభ్యర్థులకి ఏప్రిల్ 18 నుండినామినేషన్లు స్వీకరణ, ఏప్రిల్ 25న నామినేషన్లు చివరి గడువు, ఏప్రిల్ 26న అభ్యర్థులు నామినేషన్లు పరిశీలన, ఏప్రిల్ 29న నామినేషన్లు ఉపసంహరణ, మే 13న ఎన్నికలు, జూన్ 4న ఎన్నికల ఫలితాల లెక్కింపు నిర్వహిస్తామని తెలిపారు.

మద్యం మత్తులో తెలుగు తమ్ముళ్లు



విశాలాంధ్ర - నల్లజర్ల : నల్లజర్ల మండలం నవీపేట గ్రామం నిన్న మొన్నటి వరకు ఆందోళన కరంలో ప్రజలు టీడీపీ, జనసేనకి ఇవ్వాలా అనే సంది గ్ధతలు పార్టీ శ్రేణుల్లో నెలకొన్నది. ఎట్టకేలకు గోపాలపురం నియోజకవర్గం మద్ది పార్టీకి దక్కింది నిన్నటి రాత్రి నవీపేటలో గ్రామ ప్రజలు టీడీపీ, జనసేన కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున డీజేలతో గ్రామమంతా తిరిగారు. పాటలతో డ్యాన్సులు వేసుకుంటూ అనేకమందిని అలరింపచేశారు ఇంతలో ఏమయిందో ఏమో తెలియని గుబులు తమ్ముళ్లలో పుట్టింది, ఒకసారిగా తుఫాను వచ్చినట్టు టీడీపీ వర్సెస్ జనసేన కార్యకర్తలు అభిమానులు జనసేనకి ఇవ్వాలని కొందరు టీడీపీకి ఇవ్వాలి అని కొందరు వాళ్లలో వాళ్లకి సరైన పొత్తు లేక పోటుగా తాగి తన్నుకున్న తెలుగు తమ్ముళ్లలో ఒక వ్యక్తి అదే డీజే బాక్సులు వేసుకొని ర్యాలీగా తిరుగుతున్న అదే వ్యాన్ మీద అద్దాలు మీద రాళు వేశారు. ప్రమాదవశాత్తు వ్యాన్ లో ఉన్నటువంటి డ్రైవర్‌కి గాని తోటి సహాయకులకు గాయాలు ఏమీ కాలేదు. చంద్రబాబు నాయుడు అటు జనసేనతో అటు బీజేపీతో పొత్తులు పెట్టుకోవడం వల్ల గోపాలపురం టికెట్ ఎవరికి ఇవ్వాలో తెలియనటువంటి సందగ్ధతలు పడ్డారు అని ఒక్క వైయస్సార్సీపీని ఓడించడానికి ఇంతమంది పొత్తులు అవసరమా అని వాళ్లకు వాళ్లే తన్నుకున్నారు తిట్టుకున్నారు గొడవలు ఇలానే కొనసాగేలా ఉన్నదని పార్టీలో కొందరు పెద్దలు అంతటితో ఆ డీజే కార్యక్రమాన్ని డాన్సులు కార్యక్రమాన్ని ఆపివేసి ఎవరికి వారు పలాయించారు .

పిఠాపురంలో నువ్వా నేనా ?

- వైసీపీ అభ్యర్థిగా వంగా గీత, జనసేన అభ్యర్థిగా పవన్ కళ్యాణ్
- చంద్రబాబు హామీతో మెత్తబడ్డ మాజీ ఎమ్మెల్యే వర్మ
- వర్మ సరే..కేడర్ సహకరిస్తారా...?
- కోవర్ట్ నాయకులతో సతమతమవుతున్న వైఎస్ఆర్సిపి, జనసేన

విశాలాంధ్ర - పిఠాపురం : వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగా గీతా విశ్వనాథ్‌ని అధికారికంగా ప్రకటించడంతో...పిఠాపురంలో వైఎస్ఆర్సిపి జనసేనల మధ్య పోటీ నెలకొంది. నిన్నటి వరకు స్వతంత్రంగా నిలబడతారంటూ ప్రచారం జరిగిన మాజీ ఎమ్మెల్యే వర్మ ఎపిసోడ్ చంద్రబాబును కలిసిన తర్వాత కథ సుఖాంతం అయింది. పోటీలో ఉండనని, పవన్ కళ్యాణ్‌కి గెలుపునకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రకటించారు. ఇక మిగిలిన వైసీపీ జనసేన రెండు పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. వంగా గీతా విశ్వనాథ్ ఇప్పటికే పిఠాపురం నియోజవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ...ఎన్నికలకు క్యాడర్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. సరికొత్త సమీకరణలు, సరికొత్త లెక్కలు, విజయం గెలుపు మాది అంటే మాదేనని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రకటనతో పిఠాపురంలో టీడీపీ అధినేత చంద్ర బాబు యువనేత ఆ పార్టీ జెండాలు తగల బెట్టిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పూర్తిగా జనసేన వైపు తిరుగుతారా అన్న సందే హాలు వ్యక్తమవుతున్నాయి. ఇరు పార్టీల పోటీ ఖరారు నేపథ్యంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య బలాలు, బలహీనతలు ఇప్పుడు చర్చకి వస్తున్నాయి.

- వంగా గీత : ఆమె 2009 నుంచి 2014 వరకు పిఠాపురం ఎమ్మెల్యే గాను, 2019 నుంచి ప్రస్తుత ఎంపీగాను కొనసాగుతూ...పిఠాపురం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే వైసీపీ బూత్ స్థాయి వరకు బలంగా కనిపిస్తుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని గీతా విశ్వనాథ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెంట నడుస్తూ, అనేక అక్రమాలకు పాల్పడిన కోవర్ట్ నాయకులు, వంగా గీత వద్దకు అదే నాయకులు చేరడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పవన్ కళ్యాణ్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రకటించిన నేపథ్యంలో ఆయన విజయంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతుంది. పవన్ కళ్యాణ్ బలాలు బలహీనతలను ఒకసారి పరిశీలిస్తే... సినీనటుడిగా, జనసేన పార్టీకి అధ్యక్షుడిగా, సినీ చరిష్మా, పిఠాపురం నియోజవర్గంలో బలమైన కాపు సామాజిక వర్గ ఓట్లు కలిసి వచ్చే అంశాలు. నియోజవర్గంలో జనసేన పూర్తి స్థాయిలో బూత్ లెవెల్‌లో పట్టు సాధించి ఉంది అనడంలో సందేహం లేదు. టీడీపీ క్యాడర్ జనసేన ఎన్నికల ప్రక్రియకు సహకరిస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో మరో పార్టీ అయిన బిజెపి పరిస్థితి కూడా అంతంత మాత్రమే అని చెప్పవచ్చు.

రిసెప్షన్ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతం : జేసీ

విశాలాంధ్ర - రాజానగరం : ఎన్నికల బ్యాలెట్ యూనిట్స్ అందిపుచుకునేందుకు ఏర్పాటు చేయ నున్న రిసెప్షన్ సెంటర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ అన్నారు. మండలంలోని ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్మి స్తున్న రిసెప్షన్ కేంద్రం పనులతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను రాజ మండ్రి ఆర్డీవో చైత్ర, వర్షిణితో కలిసి శనివారం పరిశీ లించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న సందర్భంగా రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మాధవీలత ఆదేశాలు మేరకు క్షేత్ర స్థాయిలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికల ఓటింగు పూర్తి అయిన తరువాత బ్యాలెట్ యూనిట్స్ నియోజక వర్గాలు నుంచీ నన్నయ్య యూనివర్సిటీకి చేరుకుంటాయన్నారు. స్థానికంగా ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కౌంటర్‌లో వాటిని సేకరించుకుని స్ట్రాంగ్ రూమ్‌లకి తరలిస్తామని చెప్పారు. రిసెప్షన్ కౌంటర్‌లకి చెందిన పనులు చురుగ్గా జరుగుతున్నాయని, వాటిని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసేలా దిశా నిర్దేశం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, నన్నయ్య వర్సిటీ ఉపకు లపతి ఆచార్య కె.పద్మరాజు,వర్సిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



విశాలాంధ్ర - గోపాలపురం : మండ లంలోని పలు గ్రామా ల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత శుక్ర వారం రాత్రి సుడిగాలి పర్యటన చేసి, వివిధ గ్రామాలను కలుపుతూ వెళ్లే రహదారులకు శంకు స్థాపనలు చేసి,పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.75 లక్షల అంచనా వ్యయంతో గోపాలపురం నుంచి గుడ్డిగూడెం పోవు రహదారికి, రూ.45 లక్షల అంచనా వ్యయంతో పిజే రోడ్డు నుంచి కోమటిగుంట రహదారికి వరకు, కరిచర్లగూడెం గ్రామంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో కరి చర్ల గూడెం నుంచి సంజీవపురం పోవు రహదారికి , పెద్దా పురం గ్రామం లో రూ.56లక్షల రూపాయల అంచనా వ్యయంతో పెద్దా పురం నుంచి బంధ పురం వరకు రహదారికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం భీమోలు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిలాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కర రావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యు రాలు కాకులపాటి లలిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీరామమూర్తి, కూసము రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



విశాలాంధ్ర - పిఠాపురం : ఎన్నికలు సజావుగా సాగేందుకు పిఠాపురం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎస్ రామసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం పట్ట ణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండెక్టు అమల్లోకి వచ్చిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,31,624 మంది ఓటర్లు ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 242 పోలింగ్ కేంద్రాలు 138 లొకేషన్‌లో ఉన్నాయన్నారు. వాటిలో 84 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రచారాల్లో స్పీకర్స్ వినియోగిస్తే ఖచ్చితంగా పోలీస్ పర్మిషన్ తప్పనిసరన్నారు. రిలీజియన్ స్థలాల్లో ప్రచారానికి అనుమతి లేదన్నారు. మైక్ ద్వారా ప్రచానికి ఉదయం 6 గంటల నుంచి 10 గంటలలోపు మాత్రమే అనుమతిఉందన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు కొత్తపల్లి మండలాలకు చెందిన తహశీల్దార్లు, ఏఆర్వోలుగా విధులు నిర్వహిస్తారన్నారు. ఏదైనా సమాచారం ఉంటే హెల్ప్ డెస్క్ నెంబర్లు 08869 294202, 7981441591 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఏఆర్ఓ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కనకారావు, ఎంపీడీవో చిన్నారావు ఉన్నారు.

"పది పరీక్ష"కి సర్వం సిద్ధం

మండల విద్యాశాఖాధికారులు



విశాలాంధ్ర - రాజానగరం : ఈ నెల 18 నుంచి జరగనున్న పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖాధికారులు-1,2 ఎం.రామన్న దొర, గుబ్బల జ్యోతి ప్రసాద్ అన్నారు. పది పరీక్షలకు సంబంధించి ఎంఈవోలు విశాలాంధ్రతో శనివారం చరవాణీలో మాట్లాడుతూ మండలంలో ఉన్న 26 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకి సంబంధించి మొత్తం 1095 మంది విద్యార్థులు ఉండగా, గత ఏడాది పదిపరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు 518 మంది పరీక్షలు హాజరవుతున్నారన్నారు. వీరి కోసం తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులు సౌకర్యాలు కోసం త్రాగు నీరు, ఫాన్స్, బెంచీలు, వైద్య సిబ్బందిని సిద్ధం చేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉందని చెప్పారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ చూడాలని, ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు. పరీక్షలు సక్రమంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

లోక్‌అదాలత్‌తో కేసుల పరిష్కారం

విశాలాంధ్ర - కొవ్వూరు : లోక్ అదాలత్ ద్వారా సమయం డబ్బు ఆదా అవుతుందని కొవ్వూరు జిల్లా 9వ అదనపు జడ్జి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ఈ అదాలలో వాహన ప్రమాద కేసులు 14, మనోవర్తి కేసుల మూడు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ కేసులు 35, క్రిమి నల్ కేసులు 86, లిటిగేషన్ కేసులు 13, పరిష్కారమయినట్టు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యేను మద్దతు కోరిన నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర - ఉండ్రా జవరం : తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నిడదవోలు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ శనివారం టీడీపీ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావును వేలి వెన్నులో వ్యక్తిగతంగా కలిసి ఆయన మద్దతు కోరారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు నిడదవోలు ఎమ్మెల్యేగా నియోజ కవర్గానికి ఎనలేని సేవలందించిన బూరుగుపల్లి శేషారావు ప్రజ లలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, 2024 సార్వత్రిక ఎన్ని కలకు మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తనను ఎంపిక చేయడం తన అదృష్టం అన్నారు. సీనియర్ నాయకుల సహాయ సహకారాలు తన గెలుపునకు దోహదపడతాయని, శేషారావు మద్దతు కోరేందుకు ఆయ నను కలిసినట్లు దుర్గేష్ తెలిపారు. తన గెలుపునకు శేషారావు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపినట్లు దుర్గేష్ చెప్పారు.

కాపుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి కాపులకు మంచి గుర్తింపు ఇచ్చి కాపుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని రాష్ట్రహోం శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు శుక్రవారం రాత్రి కాపు కళ్యాణ మండపానికి ఆమె భూమి పూజ చేశారు ఈ సంద ర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి ఐదు సంవత్స రాలలో 33 వేల 623 కోట్లు రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు రానున్న రోజులలో మరిన్ని పథకాలు కాపుల సంక్షేమానికి అందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు ఈ సందర్భంగా మంత్రి తానేటి వనితను ఘనంగా సత్కరించారు అలాగే శనివారం ఉదయం కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చిన్నమిల్లి వెంకట రాయుడు ముఖ్య అతిథిగా ఎంపీపీ కేవీకే దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లా డారు. ఈ సందర్భంగా వెంకటరాయుడు మాట్లాడుతూ దేవరపల్లిలో గత 25 సంవత్సరాలుగా కళ్యాణ మండపం నిర్మించాలని ఆలోచన కాపు నేతలలో ఉందని, ఆ ఆలోచన ఇప్పటికి నెరవేరుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కాపు నేతలు గంగాధరరావు, రాంగోపాల్, కవల శ్రీనివాస్ ఉపసర్పంచ్ సాంబశివరావు, వెలగా శ్రీనివాస్, కాపునేతలు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

కలెక్టర్ కృతిక శుక్ల



విశాలాంధ్ర - బ్యూరో కాకినాడ : భారత ఎన్నికల కమీషన్ శనివారం జారీచేసిన షెడ్యూల్ ప్రకారం 2024 సాధారణ ఎన్నికల 4వ దశలో జిల్లాలోని కాకినాడ పార్లమెంట్, 7అసెంబ్లీ నియోజక వర్గాలకు మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలియజేశారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ప్రకటించిన సాధారణ ఎన్నికల-2024 షెడ్యూల్ కనుగుణంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం సాధారణ ఎన్నికలు-2024 నాల్గవ దశలో కాకినాడ జిల్లాలోని ఒక పార్లమెంట్, 7శాసన సభా నియోజక వర్గాలకు ఎన్నికల నిర్వహణకు ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతాయని, అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 ఆఖరు తేదీ అని తెలిపారు.తదుపరి మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని, మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ 6వ తేదీతో ముగుస్తుందని తెలియజేశారు. ఓటర్లను చైతన్య పరచి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లను చైతన్యపరచడంలో, ఎన్నికలను ప్రభావితం చేస్తున్న నాలుగు. (యం)- జాడ్యాలు...మనీ, మజుల్ పవర్, మిస్‌ఇన్ఫర్మేషన్, యంసిసి వయో లేషన్‌లను అరికట్టం డంలో ఎన్నికల యంత్రాంగానికి అన్ని విధాల సహకరించాలని కలెక్టర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జెఎస్వి భాస్కరరావు, డిఆర్ఓ డా డి తిప్పేనాయక్, మున్సిపల్ కమీషనర్ వెంకటరావు, డిపిఆర్ఓ డి నాగార్జున పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



విశాలాంధ్ర - జగ్గంపేట : ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగ్గంపేట నియోజకవర్గ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జగ్గంపేట తహశీల్దారు కార్యాలయంలో శనివారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికల్లో భాగంగా నాలుగోవిడత మే13న ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరుగుతా యన్నారు. 80 సంవత్సరాల వృద్ధులు, వికలాంగులు వద్దకు వెళ్లి ఓటు వేయించు కోనున్నట్లు ఆయన తెలిపారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సర్‌సీవీ రామన్ స్కూల్‌కి సుచిర్ ఇండియా బెస్ట్ అవార్డ్

విశాలాంధ్ర - అమలాపురం : అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఫౌండేషన్ అయిన సుచిర్ ఇండియా ఫౌండేషన్ సర్‌సీవీ రామన్ స్కూల్‌ను 2024 బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేసింది. ఈ సంస్థ వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామినేషన్స్‌లో సర్‌సీవీ రామన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. సర్‌సీవీ రామన్ విద్యార్థిని కత్తుల సౌమ్య యంగ్ జీనియస్ అవార్డును గెలుచుకున్నది. స్టేట్ సెకండ్, థర్డ్ అవార్డులను బి. దృతి, ఏ. నరసింహ గెలుచుకున్నారు. ఏప్రిల్ 4న హైదరాబాదు సత్యసాయి నిగమగమం ఆడిటోరియంలో బెస్ట్‌స్కూల్ అవార్డును స్కూల్‌డైరెక్టర్ ఆర్.వేణుగోపాలరావుకి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

ఆదిత్య కాలేజ్‌లో ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణా

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగంలో రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ అనే అంశంపై ఆరు రోజుల పాటు నిర్వహించిన విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారంతో విజయవంతంగా విజ్ఞానదాయకంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రతినిధి ఎల్వి శ్రీనివాస్ నిర్వహించారు. జనరేటివ్ ఏఐలో పలు సూచనలు సలహాలను ఈ వర్క్ షాప్ లో అందించామని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమం ఎంతో సంతృప్తికరంగా విజయవంతంగా జరిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ పుల్లెల రవికుమార్, విభాగాధిపతి డాక్టర్ కిరణ్ కుమార్, వి చంద్రశేఖరరావు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో బాధితురాలికి పరిహారం అందజేత



విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానానికి సంబంధించి ఒక రోడ్డు ప్రమాదం కేసులో (వీఎూ 316/2021) (అక్షరాల (రూ.1,12,00,000/-) పరిహారం పొందిన బాధితురాలు ఆమె స్పందనను తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో భర్త మరణించడంతో "తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానం మరియు మోటారు వాహన ప్రమాదాల దావా న్యాయస్థానము" లో భార్య, ఆమె కుమార్తెలు, ఆమె అత్తగారు 2021 సంవత్సరంలో కేసు వేసినట్లు శ్రీమతి. యార్లగడ్డ బృంద దేవి (భార్య) చెప్పారు. అయితే తమ కేసుని రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ద్వారా అవకాశం దొరికిందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. గంధం సునీత 16 మార్చి 2024 న రాజమహేంద్రవరంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రూ.1,12,00,000/- పరిహారం అందజేసినట్లు వివరించారు. భర్తను కోల్పోయిన ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు చేయూతగా ఇది ఉపయోగ పడుతుందని హర్షం వ్యక్తపరిచారు. ఆమె సమస్యకు సత్వర న్యాయం అందజేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి, కేసుకు పరిష్కారం చూపిన ఆమె న్యాయవాదులు ఎస్.జి. శంకర్, కె.నరసింహారావు లకు, భీమా సంస్థ న్యాయవాది దునే శ్రీనివాసరావు, చోళ మండలం భీమా సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల కోడ్ అమలుకు సహకరించాలి



విశాలాంధ్ర - పెద్దాపురం : ఎన్నడూ లేని విధంగా భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల్లో 85 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటివద్దనే ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వీప్ ఆధ్వర్యంలో 85 శాతం పోలింగ్ లక్ష్యంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పెద్దపురం ఆర్డీఓ జె సీతా రామారావు అన్నారు. భారత ఎన్నికల సంఘం శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఈసీ ఆదేశాల మేరకు ఆయన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఈ రోజు నాటికి 1,04,811 మంది పురుష ఓటర్లు, 1,07,856 మంది మహిళా ఓటర్లు, 12 మంది ఇతరులు వెరసి 2,12,578 మంది ఓటర్లు ఓటు హక్కు కల్గి ఉన్నారన్నారు. వీరిలో85 దాటిన వారు 838 మంది వృద్ధ ఓటర్లును గుర్తించామన్నారు. అదే విధంగా 40 శాతం అంగవైకల్యం కల్గిన 3008 మంది ఓటర్లును గుర్తించి వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వేసుకునే విధంగా ఈసీ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామని అన్నారు. నియోజకవర్గంలో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో 48 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్కాస్టింగ్, సీసీ కెమేరా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌లు పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ కమిషనర్లు పద్మావతి, రామారావు, ఆర్డీఓకార్యాలయ ఏఓసుబ్రహ్మణ్యం, పెద్దాపురం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు,

మమ అనిపించి ఊపిరి పీల్చుకున్నారు

విశాలాంధ్ర - అన్నవరం : ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ, అసెంబ్లీకి జరుగబోవు ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈసీ ముఖేష్ కుమార్ మీనా శనివారం నోటిఫికేషన్ ఇవ్వకముందే ఊహించినట్లుగానే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆఘమేఘాల మీద అన్నవరం వచ్చి పూర్తికాలేని పనికి ప్రారంభోత్సవం చేసి మమ అనిపించి ఊపిరి పీల్చుకున్నారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చెందిన బైపాస్ రోడ్‌లో గల ఎస్వీఎస్ డిగ్రీ కళాశాల కళాశాల సమీపంలో గల దేవస్థానం చెందిన సొంత స్థలంలో 3.60 కోట్లతో శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రతిరూప ఆలయం నిర్మాణ పనులు సగం కూడా పూర్తికాని స్థితిలో ఎలక్షన్ కోడ్ వస్తుందనే తొందరలో ఆదరాబాదరగా చేపట్టడం భక్తుల నుంచి విమర్శలు రావడంతో ప్రతిరూప ఆలయం ప్రారంభం చేయకుండా, శిలాఫలకంపై పేరు ఉండాలని ఉద్దేశంతో స్వామివారి ప్రతిరూప ఆలయ ప్రాంగణంలో ప్రసాదం కౌంటర్‌ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. దేవస్థానం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించే శిలాఫలకంలో పాయకరావుపేట ట్రస్టీ సభ్యుడు దోమాడ సుందర్రావు పేరును సైతం లేకపోవడంతో అతను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో క్షమాపణలు చెప్పి ఆగ మేఘాల మీద తప్పును సరిదిద్దడం పాఠకులకు విదితమే. ఏది ఏమైనా పాలక ప్రజా ప్రతినిధులు శిలాఫలకంపై తమ పేర్లు ఉండాలని తాపత్రయం ఎలా ఉన్నా, ఆదరాబాదర పనుల వల్ల ఇటువంటి తప్పిదాలు ఎదురయ్యే పరిస్థితిని గుర్తించి తప్పును సరిదిద్దవలసిన అవసరం అధికారులపై ఎంతైనా ఉంది. శిలాఫలకంలో తప్పును సరిదిద్దుతారో లేదో అన్నది తెలియవలసింది.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నియామకం



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలకు శనివారం నూతన ప్రిన్సిపాల్‌గా చిక్కం దొరబాబును నియ మించడంతో బాధ్యతలు చేపట్టారు. దొరబాబు ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకుడిగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ కళాశాల పురోభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కళాశాల ఉతీర్ణత శాతం పెంచడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బాధ్య తలు చేపట్టిన ప్రిన్సిపాల్‌కు సిబ్బంది పుష్ప గుత్యం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన యువకులు

విశాలాంధ్ర - మండపేట : పట్టణంలోని 6వ వార్డుకి చెందిన కానూరి శివ ఆధ్వర్యంలో పలువురు యువకులు శనివారం టీడీపీలో చేరారు. చెల్లూరి ఆచారి, చెల్లూరి భద్రం, బట్టా స్వామి, బీరక సూర్యప్రకాష్, పొన్నాడ వెంకటేష్, బట్టా చిన్నలు టీడీపీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు వర ప్రకాష్, సాయికుమార్ బాబుల సమక్షంలో వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ టీడీపీలోకి కొత్తగా చేరిన వారందరికీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచే పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తాను, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అండగా నిలబడి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారంతా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో టీడీపీ జనసేన ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందన్నారు. అంధకారంలో ఉన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, మండపేట నియోజకవర్గానికి పూర్వ వైభవం రావాలన్న పైన చంద్రబాబు నాయుడు సీఎం గాను, ఇక్కడ వేగుళ్ళ జోగేశ్వరరావు ఎమ్మెల్యేగాను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ ఉంగరాల రాంబాబు, వాదా ప్రసాదరావు, కోళ్ళ గోవిందు, బత్తుల గణపతి, కాశిన కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మహాకవి ధర్మన్న జయంతి వేడుకల్లో
కాట్రేనికోన కవుల ప్రతిభ

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, కుసుమ ధర్మన్న కళా పీఠం సంయుక్తంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ రాజమహేంద్రవరం సెమినార్లో జరిగిన మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవ వేడుకలు సందర్భంగా కాట్రేనికోనకు చెందిన ఇరువురు కవులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన జాతీయ తెలుగు సదస్సు, కవి సమ్మేళనంలో కాట్రేనికోనకు చెందిన కవులు చింతా రాంబాబు, మల్లాడి శ్రీనివాస్‌లు పాల్గొని కుసుమ ధర్మన్న జీవితం పై కవితాగానం చేయగా యూనివర్సిటీ వీసి జ్ఞాపిక, శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె పద్మరాజు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, కుసుమ ధర్మన్న కళా పీఠం స్థాపకు రాలు రాధా కుసుమ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టర్ ఆచార్యో వరప్రసాదమూర్తి, మద్రాసు యూనివర్సిటీ తెలుగువిభాగం హెడ్ ఆచార్య శంకర్, రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, డా తరపట్ల సత్య నారాయణ, తెలుగు విభాగపు హెడ్ డా టి వాసు మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుండి స్కాలర్స్, కవులు పాల్గొన్నారు.

టీకాలతో ఆరోగ్యానికి భద్రత, భరోసా

విశాలాంధ్ర - నల్లజర్ల : వ్యాధులకు పాశు పతాస్త్రంగా పనిచేసే టేక్‌కాల్ వేసుకోవడం వల్ల ఆరోగ్యానికి భరోసా , భద్రత లభిస్తుందని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బెల్లం గంగాధర్ రావు అన్నారు .జాతీయ టీకా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకుని శనివారం ఆయన పత్రికల వారితో మాట్లాడారు .టీకాల వల్ల దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి సంరక్షణతో పాటు రాగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయన్నారు .టీకాలు అంటే పిల్లలకు మాత్రమే అనే భావన చాలామందిలో ఉందని ,పెద్దలకు కూడా పలు రకాలైన టీకాలు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు . ముఖ్యంగా, పుట్టిన పిల్లలకు తల్లిపాల తర్వాత ఎక్కువ రక్షణ ఇచ్చేవి టీకాలే అన్నారు. అందుకే పిల్లలకు నిర్దిష్టమైన నెలల కాలంలో పలు రకాలైన టీకాలు వేయడం జరుగుతుందన్నారు .పిల్లలకు ఐదేళ్ల వచ్చేవరకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని చెప్పారు. ప్రధానంగా పల్స్ పోలియో నుంచి ఇటీవల వచ్చిన కరోనా టీకాలు వరకు చిన్న పెద్ద అందరి ఆరోగ్యాలకు రక్షణగా నిలుస్తాయి అన్నారు ఎన్నో రకాల వ్యాధులకు సంజీవినిగా పనిచేస్తున్న టీకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంగాధర్ రావు జాతీయ టీకాల దినోత్సవ సందర్భంగా పిలుపునిచ్చారు .

ఎర్నగూడెంలో ధ్వజస్తంభ స్థాపన

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం ఎర్నగూడెంలో దాదాపు రెండు కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించిన అలివేలుమంగా పద్మావతి సమేత పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం కోదండ రామస్వామి ఆలయాలలో శనివారం ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవరపల్లికి చెందిన శ్రీకాకుళపు కాశీవిశ్వనాథం రోహిణి దంపతులు దాదాపు రెండు కోట్ల రూపాయలు వేయడంతో గ్రామస్తుల సహకారంతో ఆలయం నిర్మించారు ఈ ఆలయాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22వ తేదీ నుండి 25వతేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు ఎన్నో సంవత్సరాల నుంచి తాను ఆలయం నిర్మించాలని తపన ఇప్పటికి నెరవేరిందని కాశీ విశ్వనాథం తెలిపారు తన తల్లిదండ్రులు మాజీ ఎంపీపీ శ్రీకాకుళం వెంకట నరసింహారావు సుశీల దంపతులు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతిష్ట నిర్వాహకుడు రావిపాటి వెంకటప్రసాద్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా ఆలయాలలో పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళ వెంకట నరసింహారావు సుశీల దంపతులు శ్రీకాకుళపు నాగయ్య, గుప్త శ్రీకాకుళం, కాళీ కృష్ణ నూలిశ్రీనివాస్, బల్లా సూర్య, చక్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కామలలో పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర పెరవలి : ముక్కామల శాఖా గ్రంథాలయంలో అమరజీవి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర సాధకులు పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించడమైనది. ఈసందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ వి వి సూర్యనారాయణ శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు , చదువరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో డ్రైనేజీ పనులు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : గడప గడపకు మన ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలు పై ప్రభుత్వం దృష్టి సారించిందని దానిలో భాగంగానే తాళ్ళపూడి మండలంలోని పెద్దేవం గ్రామంలో 10 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు మాట్లాడుతూ, పెద్దేవం ఎస్సి ఏరియా లో 300 మిటర్ల డ్రైనేజి పనులు చేపట్టడం వల్ల మురుగు నీటి ఇబ్బందులు తొలుగునున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దేవం సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు, నాయకులు తోట రామకృష్ణ, ఎస్సి సెల్ అధ్యక్షులు సిర్రా గంగరావు, వైకాపా నాయకులు యాండపల్లి వెంకటరావు, బట్టు సుబ్బారావు, కవల నాగేశ్వర రావు తదితర పాల్గొన్నారు

ఎన్నికల షెడ్యూల్ విడుదల రాజకీయ పార్టీలకు టెన్షన్

విశాలాంధ్ర - కొవ్వూరు : అందరూ అనుకున్నట్లుగానే శనివారం కేంద్రం ఎన్నికల సంఘం ఎన్నికల నిర్ణయాన్ని షెడ్యూల్‌ని ప్రకటించింది. ఈ షెడ్యూల్లో మే 13న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఒకే సారి నాలుగో విడత లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తెలంగాణ లోక్సభ ఎన్నికలను నిర్వహిస్తామని ప్రకటించింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులకు ఒకవైపు ఉపశమనం మరోవైపు ఖర్చు టెన్షన్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నోటిఫికేషన్ విడుదల నుంచి ఫలితాలు వెలడయ్యేందుకు సుమారు రెండు నెలలు పట్టడంతో అభ్యర్థుల్లో ఆందోళన, మరోవైపు రెండు నెలలు ఉండడంతో తమ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు సైతం అవకాశం లభించినట్లు అయింది. ఇదిలా ఉండగా వైకాపా ఎంపీల బృందం ఆంధ్ర తెలంగాణలో ఒకేసారి ఎన్నికల నిర్వహించాలని కోరినట్లు తెలుస్తుంది. దీనికి కారణం రెండుసార్లు ఎన్నికల నిర్వహిస్తే ఒకచోట ఆంధ్రాలో ఓటు వేసిన వాళ్లు, తెలంగాణలో మరోసారి అదేవిధంగా తెలంగాణలో సెటిల్ అయిన ఆంధ్రులు ఆంధ్రప్రదేశ్లోనూ ఓటును వినియోగించే అవకాశం ఉందని వాదన చేసినట్లు సమాచారం దీంతో ఎన్నికల సంఘం ఆంధ్ర తెలంగాణలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్ణయం తీసుకుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే ఖరారు కాని టిడిపి బిజెపి జనసేన అభ్యర్థుల ప్రకటన కోసం అవకాశాలకు మరింత సమయం లభించినట్లు అయింది. ఏది ఏమైనా సుమారుమూడు నెలల పాటు కోడ్ అమలు లో సాధారణ ప్రజానీకం ఇబ్బందులు కు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం : గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ ఎన్ రాజు అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవం వైద్య అధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో భాగంగా గర్భిణీలకు పౌష్టికాహార%శీ% పై అవగాహన కల్పిస్తూ అంగన్వాడి, వైద్య సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో అంగన్వాడీల ద్వారా గుడ్లు, ఖర్జూరం, పాలు మొదలైన పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నారని వాటిని గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. మీ గ్రామాలలో ఉన్న ఏ ఎన్ ఎమ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు మీ ఆరోగ్య పరిస్థితులను పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అలాగే మీ కాన్పు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి 6వేల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి.. రాష్ట్రాన్ని కాపాడండి

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మండలం పసివేదలలో టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిశారు. తెదేపా,జనసేన, బీజేపీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాష్ట్రానికి ఉన్నతస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బేతిన నారాయణ జి, గుర్రం దిలీప్ కుమార్, గారపాటి రామ చంద్రరావు, గారపాటి శ్రీనివాస రావు, వేగి లింగేశ్వరరావు, కరుటూరి శ్రీధర అప్పారావు, కొడవటి గంగాజీ, ఈదుప్పు గంటి వెంకటేశ్వరరావు వేగి వెంకటరాయుడు, కరుటూరి వెంకటేశ్వర రావు వేములపల్లి అప్పారావు పాటు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

దళారీ వ్యవస్థను తొలగించాం : కన్నబాబు

విశాలాంధ్ర - కరప : దళారీ వ్యవస్థను తొలగించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర అందించామని కన్నబాబు పేర్కొన్నారు. కరప మండలం గొర్రిపూడి గ్రామంలో చీకాల అప్పలరాజు చీకాల సుబ్బారావు, సర్పంచ్ కానూరు రమాదేవి హరిబాబు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం 650 కోట్లతో అభివృద్ధి చేశానని, డిబిటి నాన్ డిబిటీ ద్వారా మూడు వేల కోట్ల రూపాయలను సాయ మందించడం జరిగిందన్నారు. 2019 ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచిన నాకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా క్యాబినెట్లో స్థానం కల్పించారని వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు వెన్నుదన్నుగా నిలిచి వ్యవసాయ పురోగ అభివృద్ధికి కృషి చేయుట జరిగిందన్నారు. అదే నమ్మకంతో సీఎం జగన్ రెండో సారీ ఎమ్మెల్యేగా టికెట్ కేటాయించడం ఆనందంగా ఉందని తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం ఆదర్శవంతంగా తీర్చిదిద్దానంటే దానికి సీఎం జగన్ సహకారం ఉందని, ప్రజల మద్దతు మెండుగా ఉండడమేనని కన్నబాబు పేర్కొన్నారు.
ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రకృతి వైపరీత్యాలు ద్వారా రైతులకు నష్టం వాటిలతే ఏ సంవత్సరం నష్టపరిహారం ఆ సంవత్సరమే అందించామన్నారు. పంటల బీమా పథకంతో రైతులను ఆదుకున్న మ న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుబ్బారావు ఎంపీపీ శ్రీలక్ష్మి, సత్తి బాబు, ఈశ్వరరావు గంగారావు, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ షాపింగ్‌మాల్‌లో హీరోయిన్ సురభి సందడి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో డిసెంబర్ 3న ప్రారంభమైన ఎస్ఆర్ షాపింగ్ మాల్ నేటికి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా యజమాన్యం శనివారం శతదినోత్సవ వేడుకలు నిర్వహించారు. సినీ హీరోయిన్ సురభి పట్నాయక్ షాపింగ్ మాల్‌లో శనివారం సందడి చేశారు. మాల్ లో కలియ తిరుగుతూ వస్త్ర కొనుగోలు దారులతో మాట్లాడి కలెక్షన్స్ పట్ల సంతోషం వ్యక్తంచేశారు. కోనసీమ అందాలు తనకు ఎంతగానో నచ్చయని మంత్ర ముగ్దుల్ని చేశాయని సురభి ఆనందం వ్యక్తంచేశారు. తాను కోనసీమకు రావటం తొలిసారి అని ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందన్నారు. తాను త్వరలో మెగా స్టార్ చిరంజీవితో విశ్వంభర అనే చిత్రంలో నటిస్తున్నానని సురభి తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్‌ని చూసేందుకు ప్రజలు, యువతీయువకులు ఎగబడ్డారు. కార్యక్రమంలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ మార్కెటింగ్ ఏజీఎం ఆర్ రఘునాథ్, ఏరియా మేనేజర్ ఫిరోజ్ ఖాన్ రాంమోహన్ రెడి, బాలు రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శివారెడ్డి పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముప్పిడి పూజలు

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవార్లను స్వామిని సందర్శించుకుని పూజలు జరిపారు అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించారు మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు వెంట దేశం నాయకులు కె రవికుమార్ ముప్పిడి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

ధర్మన్న జయంత్యుత్సవ ఏర్పాటు ఆనందదాయకం

విశాలాంధ్ర - రాజానగరం : రాజమహేంద్రవరం ప్రాంతానికే వన్నె తెచ్చిన మహనీయులు కుసుమ ధర్మన్న 125వ జయంత్యుత్సవాలు తమ వర్సిటీ నందు ఏర్పాటు చేయడం ఆనందదాయకమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం నందు శనివారం జరిగిన కుసుమ ధర్మన్న జయంతి వేడుకలుకి ముఖ్య అతిథిగా హాజరైన విసి మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా, శతాబ్దాల చరిత్రగల రాజమహేంద్రిలో సంఘసంస్కరణ దీప్తిగా కుసుమ ధర్మన్న రచనలు దశ దిశలా వ్యాప్తి చెందాయన్నారు.1921లో గరిమెళ్ల సత్యనారాయణ రాసిన "మాకొద్దీ తెల్లదొరతనం" గేయానికి భిన్నంగా నల్ల దొరలు పాలనపై వ్రాసిన గేయంతో తొలి దళిత విప్లవ కవి కుసుమ ధర్మన్న అని కొనియాడారు. కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాధ కుసుమ మాట్లాడుతూ కుసుమ దర్మాన్న గొప్పతనాన్ని సభకు వివరించారు. సదస్సు కన్వీనర్ తరపట్ల సత్యనారాయణలను అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి ,మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకర్,కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యకురాలు డాక్టర్ రాధ కుసుమ, సదస్సు అధ్యకులు ఆచార్య డి.జ్యోతిర్మయి, ఆంధ్రవిశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.బూసి వెంకటస్వామి, వి.ఎస్.ఎం. కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్.ర్యాలి శ్రీనివాసు, కందుకూరి వీరేశలింగం కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ పి.వి.బి.సంజీవరావు లు కుసుమ ధర్మన్న సాహిత్య విశేషాలను వివరించారు.దీనిలో భాగంగా 40 మంది అధ్యాపకులు, పరిశోధకులు పత్ర సమర్పణలతో ముద్రించిన పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు.అలాగే వర్సిటీ డాక్టర్ తరపట్లకు కుసుమ ధర్మన్న సాహితీ సేవ పురస్కారం ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతి ర్మయి, కన్వీనర్ డా.తరపట్ల సత్యనారాయణ, తెలుగుశాఖ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కెవిఎన్డి.వర ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ తలారి వాసు, డి.లక్ష్మీనరసమ్మ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్త దానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆర్య వైశ్య సంఘ సహకారంతో ఏర్పాటు చేసిన రక్త దానం శిబిర నిర్వాహకులను తాళ్ళపూడి మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు గోకవరపు బాబులు అభినందించారు. మండల కేంద్ర మైన తాళ్ళపూడి లో ఆర్యవైశ్య సంఘ సహకారం తో చిడిపి దేవోక్తి సొసైటీ, నందన ఫౌండేషన్, జనహిత సేవ సమితి, ప్రెస్ క్లబ్, మానవత రక్త నిధి డైరెక్టర్ నిర్వహణ లో స్థానిక సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వేదికగా మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీసాయి స్ఫూర్తి హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘ పెద్ద గోకవరపు బాబులు శిబిరాల ను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, రక్త దానం చేసేందుకు ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళా పోలీస్ ఉష, పిన్న వయసులో 15 వ సారి రక్త దానం చేసిన యువకుడు రజాక్, మొదటి సారి చిరంజీవి బ్లడ్ బాంక్ లో ప్రారంభమై అవకాశం ఉన్నప్పుడల్లా రక్త దానం చేస్తున్న నరసింహ రాజు, పలు సేవా కార్య క్రమాలు చేసే పెద్దేవం తెలుగు ఉపాధ్యాయులు జామి సత్యనారాయణ తదితరులు రక్తదాతలై పలువురు కి స్ఫూర్తిని కలిగించారు. ఒక ఎన్.ఆర్.ఐ, ఒరిస్సా నుండి ఫ్యాక్టరీ లో పని చేస్తున్న ఉద్యోగి, బొర్రంపాలెం నుండి పలువురు యువకులు రక్త దాన ప్రచారాన్ని చూసి రక్తదానం లో పాల్గొన్నారు. రాజమండ్రి జక్కంపూడి బ్లడ్ బాంక్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కరిబండి విధ్యా సంస్థల నుండి ఎం.ఎస్.ఎస్ సభ్యులు మాధవరావు ఆధ్వర్యం లో జరిగింది. సుమారు 60 మందికి పైగా శిభిరానికి విచ్చేసారు. అలాగే శ్రీ సాయి స్ఫూర్తి నుంచి గైనకాలిజిస్ట్, జనరల్, ఆర్థో వంటి విభాగాల డాక్టర్లు సేవలు అందచేశారు. సీఈఓ మాట్లాడుతూ డా.వై.ఎస్సార్. ఆరోగ్య శ్రీ ద్వారా విలువైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నా మన్నారు. తాళ్ళపూడి మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, నందన ఫౌండేషన్ ప్రతినిది దేవరపల్లి రవి, ఆలీ, అబేద్నగో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కరప : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కరప మండలం వేలంగి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మాసాబత్తుల వెంకటరమణ వయసు 28, గణపవరం మండలం, గణపవరం, ఏలూరు జిల్లా అని తన వద్దనున్న ఆధార్ కార్డు ద్వారా గుర్తించి ఎస్సై రామకృష్ణ తెలిపారు. రామచంద్రపురం నుంచి కాకినాడ వస్తుండగా టాటా ఏసి మినీ వ్యాన్‌ను తన బైక్‌తో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని జరిగిందని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

తెలుగుభాషకు వన్నెతెచ్చింది రాయలవారే

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ తెలుగు భాషకు వన్నెతెచ్చింది, దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి చాటి చెప్పిన మహారాజు విజయనగర సామ్రాజ్య అధిపతి శ్రీకృష్ణదేవరాయల వారేనని రూరల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయ స్మారక కళావేదిక గౌరవ అధ్యక్షులు కురసాల సత్యనారాయణ కొనియాడారు. స్థానిక సురేష్ నగర్ ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ వద్ద ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్థానిక రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి శ్రీకృష్ణదేవరాయ స్మారక వేదిక గౌరవ అధ్యక్షులు కురసాల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవ ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సేతు మాధవరావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బిందాన సురేష్‌లు మాట్లాడుతూ కాకినాడ నగర సుందరీకరణలో భాగంగా ఇక్కడ ప్రాంత వాసుల కోరిక మేరకు రాయలవారి విగ్రహం ఏర్పాటు చేయడం ఒక తలమానికమని అన్నారు, ఎమ్మెల్యే కన్నబాబు వారి తండ్రి సత్యనారాయణ సహకారంతో ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న చిరంజీవితో ఐదు బిల్డింగ్స్ సెంటర్ వద్ద విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి కాకినాడ జిల్లాకి గుర్తింపుని తీసుకొచ్చారని నేడు రాయలవారి కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించి కాకినాడ ప్రజల చిరకాల కోరికను తీర్చారని వారి ఇరువురికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. రాయలవారికి పూలమాలవేసి పూలజల్లు కురిపించి జయహో శ్రీకృష్ణదేవరాయ జయ జయహో శ్రీకృష్ణదేవరాయ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సురేష్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు బుజ్జి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య జాయింట్ సెక్రెటరీ దామిశెట్టి శ్రీనివాస్, ఆర్ రాజా, కర్నాసుల సత్యనారాయణ, నిరంజన్ నాయుడు, కోన ఉమేష్, అడబాల సత్యనారాయణ, కాలనీవాసులు, వైసీపీ నాయకులు రవి రాజా, అద్దాల శ్రీలక్ష్మి, సిటీ సోషల్ మీడియా కన్వీనర్ యాళ్ల వెంకటేష్, సాన శ్రీను, నూకల కొండలరావు, సత్తి చిన్నారి, ముద్రగడ నాయుడు, సిద్ధ శివాజీ, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే... ప్రగతికి సోపానం

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాల యాలు అంగన్వాడీలు రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు కు కోట్లాది రూపాయల ఖర్చుచేస్తోందని దీనితో పల్లెల్లో అభివృద్ధి ని మన ముఖ్యమంత్రి జగనన్న పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.శనివారం కపిలేశ్వరపురం లో అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవం, సిమెంట్ రోడ్లు కు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్ల ద్వారా అవ్వ,తాతలకు తెల్లవారకమునుపే పెన్షన్లు అందించిన ఘనత మన ముఖ్యమంత్రిదే నని, ఇంకా సంక్షేమ పథకాలు పొందాలంటే జగనన్న కే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.నాగమణి వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య స్థానిక యంపిటిసి లు కె.అంక కుమారి యం.రాజేశ్వరి వైఎస్ సర్పంచ్ ప్రసాద్ వైసీపీ నాయకులు యేనుగ మస్తాన్ రావు కార్యకర్తలు అభిమానులు మహిళలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాడ్లు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : 10 వ తరగతి విద్యార్థులకు పాడ్‌లు, పెన్‌లు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పంపిణీ చేశారు. ఈ నెల 18 వ తేది సోమవారం నుండి 10 వ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి మండలాల్లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో విద్యను అభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు అవనిగడ్డలోని శ్రీ సిద్దార్థ టుటోరియల్స్‌లో కోచింగ్ తీసుకుంటున్న 55 మంది విద్యార్థులకు శనివారం పరీక్ష పాడ్‌లు, స్టేషనరీ శ్యామ్ కిషోర్ నాయుడు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి సాల్మన్ రాజు, ఆ యా హాస్టల్స్ వార్డెన్లు, శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నరసింహానాయుడు, మోపిదేవి కోటేశ్వరరావు, గూడవల్లి తిలక్, పసుపులేటి లాల్, సాయి ఫణీంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం, వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి ం పెదపూడిసెంటర్లోనిపాత స్టేట్ బ్యాంకు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి దాహార్తి తీర్చడం కోసం మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనలోని పట్టుదల దీక్షను త్యాగనిరతను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వాసవి వనిత క్లబ్ జోనల్.చైర్మన్ వలివేటి లక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభించి చల్లటి మజ్జిగను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కిలారపు మంగమ్మ, వాసవి వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి ఝాన్సీ వాణి, ఆలపాటి ప్రమీల రాణి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గార్లపాటి వెంకటరత్నం, వాసవి క్లబ్ అధ్యక్షుడు యెండూరి జగన్మోహన్రావు, కోశాధికారి కారుమూరి లక్షాధికారితో పాటు ప్రతినిధులు కోట వెంకటరత్నం, ఏచూరి మా శంకర్, చీకటిమర్లబాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి మృతి

విశాలాంధ్ర-నందిగామ: విద్యుత్ ఘూతానికిగురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నందిగామ మండలం గొల్లమూడి గ్రామంలో చోటుచేసుకుంది.సమాచారం మేరకు గ్రామానికి చెందిన కటారపు రామారావు(53) పొలాలలో మోటర్లు , కరెంటు రిపేరు తోపాటు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం పొలంలో కరెంట్ స్తంభం కి నిచ్చిన వేసుకుని కరెంటు వైర్లు సరి చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై కింద పడి మృతి చెందాడు.అతనికి భార్య వెంకట్రావమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు, రామారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రి తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, గ్రామ సర్పంచ్ కట్టారపు కృష్ణ, జడ్పిటిసి గాదెల వెంకటేశ్వ రావులు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి పరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు: ఎంఈఓ కెనడి

విశాలాంధ్ర-వీరులపాడు: పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ కెనడీ తెలిపారు.పరీక్షలు మార్చ్ 18 నుండి 30 తేదీ వరకు జరుగుతాయని,వీరులపాడు మండలానికి సంబంధించి నాలుగు పాఠశాలలు వీరులపాడు, జయంతి, అల్లూరు,జుజ్జూరు పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 684 విద్యార్థులు పరీక్ష కు హాజరు కానున్నారు. 8.30 నుండి 12.30 వరకు పరీక్షా సమయమని, విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే చేరుకోవాలని, విద్యార్థులు మాల్ ప్రాక్టీసింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుట్టు మిషన్లు అందజేత

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : స్థానిక కేడీసీసీ బ్యాంకు వారి సహకారంతో మున్సిపల్ కార్యాలయం నందు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 60 మంది టైలర్స్ కు కుట్టు మిషన్లను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దర్జీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు దర్జీలకు అందిస్తూ వారు ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. జగ్గయ్యపేటలో టైలర్స్ అసోసియేషన్ వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి స్థానిక డిపో సెంటర్ నందు ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేడీసీసీ బ్యాంకు ద్వారా 60 మంది సభ్యులకు సబ్సిడీపై కుట్టు మిషన్లు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, టైలర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రులకు ప్రాతఃస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : భాషా సంయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి ఆమరణ దీక్షబూని అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి తెలుగు వారి గుండె గుడిలో పూజింపబడే ప్రాతఃస్మరణీయుడని, చారిత్రక పురుషుడని సాంఘిక సామాజిక సేవకులు, వాసవి క్లబ్స్ అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ వేముల హజరత్తయ్యగుప్త అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి భవన్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి జోహార్లు పలికి విద్యార్థినులకు నోట్స్ పుస్తకాలు, బిస్కెట్లు, స్వీట్స్, పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడిచిన గాంధీయవాది పొట్టి శ్రీరాములని హరిజనులకు ఆలయ ప్రవేశం కలిగించి సామాజిక స్పృహ ప్రబలం చేసిన తాత్వికవేత్త, సంఘసంస్కర్త, ఆదర్శనీయుడని అన్నారు. ప్రతి తెలుగువాడు అటువంటి వారి ఆశయాలను ప్రేరణగా తీసుకుని సత్సంకల్పంతో సేవలందిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణాలను లెక్క చేయక చరిత్రను సృష్టించిన ఖ్యాతి పొట్టి శ్రీరాములదన్నారు.